

https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
శుక్రవారం / మే 05 / 2023
https://vijayamdaily.com






## పొంగులేటితో బీజేపీ చేరికల బృందం
# భేటి

### పార్టీలో చేరాలని ఆహ్వానించిన బీజేపీ టీమ్

- కార్యకర్తల మాటే నామాట అన్న పొంగులేటి
- ఊరించి ఊరించి ఊసురమనిపించిన పొంగులేటి, బీజేపీ భేటి

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డితో బీజేపీ పార్టీకి చెందిన చేరికల ప్రత్యేక కమిటీ సభ్యులు అత్యవసరంగా బేటి అయ్యారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు రాగా, బీఆర్ఎస్ పార్టీ ఆయన్ను సస్పెండ్ చేశారు. ఏదైనా జాతీయ పార్టీలో చేరతానని పొంగులేటి ప్రకటించిన నేపథ్యంలో బీజేపీ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, రఘునంథరావు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, హైదరాబాద్ నుంచి ఖమ్మం పొంగులేటి నివాసానికి వచ్చారు. అప్పటికే మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావు పొంగులేటి నివాసానికి రాగా పొంగులేటితో కలిసి డిన్నర్ మీటింగ్ నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి క్రిష్ణారావును బీజేపీ పార్టీలో చేరాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, దేశంలో రాజకీయ పరిణాలపై చర్చించారు. సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది.

➤ వివరాలు 02లో..



# మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం..!

- న్యూఢిల్లీలో బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రారంభం
- సీఎం కేసీఆర్ కు నామ. నాగేశ్వరరావు సాదర ఘన స్వాగతం
- యావత్ దేశం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుంది: బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ

6లో..

## నయీం డైరీ
# ఏమైంది..?

- నయీం నోట్లు, భూములు, బంగారం ఏమైనాయి?
- గ్యాంగ్ స్టార్ నయీమ్ కు ఈ ప్రభుత్వానికి తేడా ఏంటి?
- తెలంగాణలో పెరిగిన నిరుద్యోగ సమస్య
- తెలంగాణ సాధించిన ప్రగతి 5 లక్షల కోట్ల అప్పేనా?
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సాగునీటి ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం
- తెచ్చుకున్న తెలంగాణ లక్ష్యాలు ఎక్కడ నెరవేరాయి?
- మీడియా చిట్ చాట్‌లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

2లో..





# మోడీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలి

- ఎర్రజెండా అండగా మరిన్ని పోరాటాలు నిర్మిద్దాం
- వ్యవసాయ,కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతున్న మోడీ ప్రభుత్వం..
- జీళ్ళచెరువులో జరిగిన మేడే వేడుకల్లో మోడీపై మండిపడిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం..

3లో..

(కూసుమంచి-విజయం న్యూస్)

ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తూ, నిరుపేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు.

# పొంగులేటితో బీజేపీ చేరికల బృందం భేటీ



మొదటి పేజీ తరువాయి..

కాగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారికి బదులిచ్చారు. పార్టీ నుంచి బయటకు వచ్చేటప్పుడు, పార్టీలోకి వెళ్లేటప్పుడు జనం నాకు అండగా ఉన్నారని, కార్యకర్తలు నాకు దేవుళ్లతో సమానమని, అందుకే వారి అభిప్రాయన్ని తెలుసుకుని ఆ తరువాత మీకు చెబుతానని తెల్పి చెప్పారు. దీంతో వారు తిరిగి వెళ్లిపోయారు.

### రోజంతా ఉత్కంఠ

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో బీజేపీ నేతలు భేటీతో తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ ఒక్కసారిగా హీట్ ఎక్కినట్లు కనిపించింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం కేసీఆర్ టార్గెట్ గా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఆయన ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని బహిరంగంగానే చెబుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలో చేరిక దాదాపుగా ఖారారైంది. అయితే జాతీయ పార్టీలోనే చేరతానని స్పష్టం చేయడంతో కాంగ్రెస్ లేదంటే బీజేపీ పార్టీలో చేరే అవకాశం ఉందని క్లియర్ గా కనిపించింది. ఈ క్రమంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరగ్గా, ఆ తరువాత కొంత ఆ ప్రచారం సన్నగిల్లింది. గురువారం బీజేపీ నేతలు నేరుగా పొంగులేటి నివాసానికి రావడంతో చర్చంశనీయంగా మారింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెద్ద హాట్ టాఫిక్ గా మారింది. పొంగులేటి ఏ పార్టీలో చేరతారు, బీజేపీ నాయకులు ఎందుకు వచ్చారు... అనే అంశాలపై రాజకీయ విశ్లేషకులతో పాటు జర్నలిస్టులు, ప్రజలు తలలు బాదుకున్నారు. దీంతో రోజంతా ఉత్కంఠగా ఎదురుచూశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమైంది అని అనుకుంటున్న తరుణంలో చర్చలకు వచ్చిన నాయకులు, పొంగులేటి ఆ మీటింగ్ పై క్లారిటీ ఇచ్చారు. దీంతో ఉరికిఉరికి ఊసురమనించినట్లు ఉంది అని చాలా మంది రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు.

పొంగులేటి లక్ష్యం కేసీఆర్‌ను దించడే

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యం సీఎం కేసీఆర్‌ను గద్దే దింపడమేనని, ఆయన లక్ష్యం రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా నేరవేరుతుందని బీజేపీ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తెలిపారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బీజేపీ పార్టీలోకి ఆహ్వానించేందుకు గాను హైదరాబాద్ నుంచి ఖమ్మంకు ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావులు వచ్చారు. పొంగులేటి నివాసానికి వెళ్లిన వారు డిన్నర్ చేశారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపిన అనంతరం బయటకు వచ్చిన ఈటెల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. ఈ మధ్య కాలంలో పొంగులేటి బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చారు. ఆయన ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పొంగులేటితో మాకు అనేక సంవత్సరాలుగా అనుబంధం ఉందని, ఆయనతో ఉన్న సంబంధంతోనే బీజేపీ పార్టీలోకి రావాలని అహ్వానిస్తున్నామని తెలిపారు. పొంగులేటి ఆశయం కేసీఆర్ నిరంకుశ పాలనను గద్దె దించడమేనని, అదే బాటలో జూపల్లి క్రిష్ణారావు కూడా ఉన్నారని అన్నారు. ఇద్దరిది ఒక్కటే నిర్ణయమని, సీఎం కేసీఆర్ ను గద్దె దింపితేనే తెలంగాణకు మోక్షమని భావించారని అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని దించే దమ్మున్న పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. మేమంతా కలిసి కెసిఆర్ ను గద్దె దింపుతామని అన్నారు. ప్రధాని మోడీ ఇచ్చిన సూచన మేరకు ఇక్కడ ఉన్న రాచరిక పాలనకు స్వస్తి పలుకుతామని స్పష్టం చేశారు. అమిత్ షా, నడ్డా ఆదేశాల మేరకు మేము పొంగులేటి ని కలిశామని, ఆయన కూడా మాతో సానుకూలంగా స్పందించేలా ఉన్నారని అన్నారు. ప్రజల, కార్యకర్తల నిర్ణయం మేరకే ఆయన నిర్ణయం తీసుకుంటారని తెలిపారని అన్నారు. ఈ రాష్ట్రంలో కేసీఆర్ ను గద్దె దించే పార్టీ, కేసీఆర్ ను అడ్డుకునే పార్టీ బీజేపీ మాత్రమేనని, అందుకే చాలా మంది ముఖ్యనాయకత్వం బీజేపీ వైపు చూస్తున్నరని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. కెసిఆర్ టీడీపీ, వైసీపీ పార్టీలను నామరూపాలు లేకుండా చేశారని, బీజేపీ పార్టీ బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పొంగులేటి త్వరలో కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి ఆలోచనల మేరకే నిర్ణయం తీసుకుంటానని మాకు చెప్పారని అన్నారు. మాకు నమ్మకం, విశ్వాసం ఉంది, కచ్చితంగా జూపల్లి, పొంగులేటి ఇద్దరు బీజేపీ పార్టీలో చేరతారని అన్నారు.

### సీఎం కేసీఆర్‌పై పోటీకి నేను సిద్ధం

సీఎం కేసీఆర్ పై పోటీ చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నానని, ఆయన ఖమ్మం నుంచి పోటీ చేస్తే ఎవరి ప్రమేయం లేకుండా నేను పోటీ చేసేందుకు రెఢీ అని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం ప్రజలపై నాకు విశ్వాసం ఉందని, ఎవరు గెలుస్తారో తెల్చుకుందామని పొంగులేటి సవాల్ చేశారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బీజేపీ పార్టీలోకి ఆహ్వానించేందుకు గాను హైదరాబాద్ నుంచి ఖమ్మంలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావులు వచ్చారు. పొంగులేటి నివాసానికి వెళ్లిన వారు డిన్నర్ చేశారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు చర్చలు జరిపిన అనంతరం బయటకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ ముఖ్య నాయకులు మా నివాసానికి వచ్చారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వస్తె రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంది అనుకున్నామని, కానీ సీఎం కెసిఆర్ ఈ అంశాలను తుంగలో తొక్కారని విమ్మర్శించారు. బీజేపీ చేరికల కమిటీ బీజేపీలోకి రావాలని ఆహ్వానించారని, గతంలో, ఇప్పుడు ఢిల్లీ పెద్దలు పార్టీలోకి రావాలని ఆహ్వానించారని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసమే మేము పార్టీ వీడామని, ప్రజల ఆశయాలను నెరవేర్చే క్రమంలోనే మేము తీసుకునే నిర్ణయాలు కట్టుబడి ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా అమలు చేయడం లేదని, మాటల గారడితో మాయలు చేస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ మూడవ సారి అధికారంలోకి వస్తారని సంకలు కొట్టుకుంటున్నారని, ఎట్టిపరిస్థితుల్లో మూడవ సారి గెలవనిచ్చేదే లేదన్నారు. దాని కోసం దేనికైనా సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ విజయాన్ని అడ్డుకోవడమే మా లక్ష్యమని, ఆ సత్తా ఎవరికి ఉంటుందో వారితో కలిసి పనిచేస్తామన్నారు. సీఎం కెసిఆర్ ను గద్దె దించేందుకు శక్తి ఉన్న పార్టీకి మేము మద్దతుగా ఉంటామని తెల్పి చెప్పారు. యావత్ తెలంగాణ బిడ్డల ఆలోచనలకు అనుగుణంగానే పార్టీలో చేరుతానని, వారి నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తానని హామినిచ్చారు. ఎవరో ఏదో అంటుంటారు వారు అధికారంలో ఉన్నారు కదా అని ఎగురుతున్నారని, మరో మూడు నెలల్లో బిస్తరు సర్దేయడమేనని జోస్యం చెప్పారు. సీఎం కెసిఆర్ ఖమ్మం నియోజకవర్గం నుండి పోటీ చేస్తే ఆయనపై పోటీకి నేను సిద్దంగా ఉన్నానని స్పష్టం చేశారు. మా అజెండా ఒక్కటే సీఎం కెసిఆర్ ను ఇంటికి పంపడమేనని, దాని కోసమే మేము ఎదైనా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.

### బీజేపీ వాళ్ల అంశాలను పరిశీలిస్తాం: జూపల్లి

బీఆర్ఎస్ పార్టీని వీడిన తరువాత రెండు జాతీయ పార్టీ నాయకులు మాతో చర్చలు జరుపుతున్నారు. ఇటీవలే కాంగ్రెస్ సంప్రదించింది. ఇప్పుడు బీజేపీ నేరుగా వచ్చి మా పార్టీలోకి రావాలని కోరుతున్నారు. దీంతో బీజేపీ వాళ్లు ప్రస్తావించిన అంశాలను మేము పరిశీలిస్తున్నామని



మాజీ మంత్రి జూపల్లి క్రిష్ణారావు అన్నారు. మేము బీఆర్ఎస్ పార్టీకు వ్యతిరేఖంగా పని చేస్తామని తెల్చిచెప్పారు. మరొక సారి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం చేపట్టే అర్హత లేదని, రాష్ట్రంలో ఉద్యమకారులు,సబ్బండ వర్గాల వారిని సంఘటితం రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడతామని అన్నారు. మా లక్ష్యం బీఆర్ఎస్ పార్టీనీ గద్దె దించడమేనని స్పష్టం చేశారు.



## నయీం డైరీ ఏమైంది..?

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

గ్యాంగ్ స్టార్ నయీమ్ ఎన్కౌంటర్ జరిగి ఏళ్ల గడుస్తున్నా ఇంకా డైరీ ని బయట పెట్టకుండా ప్రభుత్వం ఎందుకు గోప్యంగా ఉంచుతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రశ్నించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 49వ రోజు గురువారం నాడు భువనగిరిలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత ఆయన ఇంట్లో వేల కోట్ల రూపాయల నోట్లు, భూములు, బంగారం, ఆభరణాలు, వజ్రాలు దొరికినట్లు మీడియాలో ఐదారునెలపాటు కథనాలు వచ్చినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు వాటిని ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. నయీం అక్రమంగా సంపాదించిన భూములన్ని ఇప్పుడు ఎవరి పాలు అయినాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నయన్ ఆస్తుల విషయాన్ని గోప్యంగా దాచిపెడుతూ దాటవేసే ధోరణి అవలంబిస్తున్న ఈ ప్రభుత్వానికి ఎన్కౌంటర్లో హతమైన గ్యాంగ్స్టర్ నయింకు పెద్ద తేడా ఏమున్నదని విమర్శించారు. ఐదు ఆరు నెలలపాటు నయీమ్ ఆస్తులు అరాచకాలు, భూభాగోతాలపై ఐదు ఆరు నెలల పాటు మీడియాలో కథనాలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిని ప్రభుత్వం ఖండించలేదంటే మౌనం అర్థాంగీకారం అనే విషయం అర్థమవుతుందన్నారు. నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత రికవరీ చేసిన ఆస్తులు అన్నిటిని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేసిన ప్రాణహిత ప్రాజెక్టును చంపివేసి కాళేశ్వరం గారి డిజైన్ చేసి అన్నారం మేడిగడ్డ సుందిళ్ల బ్యారేజీలు కట్టి ఇప్పటి వరకు కేవలం 110 టీఎంసీలు మాత్రమే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తిపోశారని తెలిపారు. కానీ శ్రీపాద ఎల్లంపల్లి నుంచి దిగువకు 1500 టీఎంసీల నీళ్లు వృధాగా సముద్రం పాలయ్యాయని వివరించారు. రూ. 1.25 లక్షలు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా ఒక ఎకరాన్ని కూడా అదనంగా నీళ్లు ఇవ్వలేదన్నారు. ఆదిలాబాద్ నుంచి భువనగిరి వరకు పాదయాత్ర చేసిన గ్రామాల్లో ప్రజలు సరైన ఇండ్లు లేక, కొలువులు రాక, ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల భూములపై హక్కులు కోల్పోయి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రగతి భవన్, సెక్రటేరియట్ కట్టి తెలంగాణ వెలిగిపోతుందని అనడం విడ్డూరమన్నారు. తెలంగాణ రాష్ట్రం వెలిగిపోవట్లేదని సీఎం కేసీఆర్ మాత్రం తెలంగాణ సంపదను దోపిడీ చేసి దేశంలో పార్లమెంటు విపక్ష అభ్యర్థుల ఎన్నికలకు అయ్యే ఖర్చు భరిస్తానని చెప్పేంత వెలిగిపోతున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 12 లక్షలు ఉన్న నిరుద్యోగ సమస్య 30 లక్షలకు పెరిగిందని, రాష్ట్రంలో ఇంత పెద్దగా నిరుద్యోగ సమస్య పెరిగిపోతుంటే తెలంగాణ ఎట్లా వెలిగినట్టు అవుతుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల లక్ష్యాలు నెరవేరలేదు కానీ రాష్ట్ర ప్రజలకు ఐదు లక్షల కోట్ల అప్పు, నిరుద్యోగ సమస్య ,ఉద్యోగ అవకాశాలు లేనటువంటి సమాజం, అనేక చట్టాల ద్వారా భూములపై పొందిన హక్కులు ధరిణి ద్వారా కోల్పోవడం టిఆర్ఎస్ పరిపాలనలో జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరిగి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ కాంతాలపల్లి పాలమూరు -రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. గీత, నేత,యాదవ బలహీనవర్గాలకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు బీసీ సబ్ ప్లైన్ చట్టం తీసుకువచ్చి జనాభా తమాషా ప్రకారంగా నిధులను కేటాయిస్తామని ప్రకటించారు. ల్యాండ్ అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరణ చేసి రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నిటిని పేదలకు పంచుతామని వెల్లడించారు. ధరణి వల్ల భూముల పైన హక్కులు కోల్పోయిన వారికి తిరిగి ఆ హక్కులు తీసుకురావడానికి పాత రెవిన్యూ రికార్డులో ఉన్న అన్ని కాలమ్స్ ను తిరిగి తీసుకువస్తామని చెప్పారు.

# ఆలోచించి నిర్ణయం తీసుకుందాం..!

- బిజెపి చర్చల తర్వాత పొంగిలేటి టీం అభిప్రాయం
- కోరం అభిప్రాయాన్ని అడిగిన మాజీ ఎంపీ
- మిగతా టీ సభ్యులంతా ఆలోచించండి అంటూ విజ్ఞప్తి
- బరిలో ఉండే అభ్యర్థుల కాంగ్రెస్ వైపే మొగ్గు
- యావత్ రాష్ట్రం మొత్తం పొంగులేటి వైపు చూస్తున్నవైనం



(తమ్మిశెట్టి,ఇల్లెందు-విజయం న్యూస్)

కాంగ్రెస్, బిజెపిలో రెండు జాతీయ పార్టీలు ఆయన వైపు చూస్తున్నాయి. కేంద్రం నుంచి బిజెపి పెద్దలు అదేవిధంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నుండి కీలక నేతలు ఆయనకు టచ్ లో ఉన్నారు. ఆయనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఉమ్మడి జిల్లాలో మంచి పట్టున గట్టి నాయకుడు ఆయన. నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యే అభ్యర్థితో రంగంలో దిగడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఆయన ఎటువైపు మొగ్గ చూపుతారని ఉమ్మడి జిల్లాతో, పాటు యావత్ రాష్ట్రమంతా ఆయన వైపే గురి పెట్టింది. ఏ నిర్ణయం తీసుకున్న పెను సంచలనంగా మారనుంది. అయితే బి ఆర్ ఎస్‌తో తీవ్రంగా విభేదించి, న్యూటల్ గా ముందుకు సాగుతున్న ఏకైక నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఆయన రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఉన్నవారందరినీ ఏకం చేస్తున్నాడు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు గెలిచి తీరాలంటూ శబ్దం చేస్తున్నాడు. బిజెపి పెద్దలతో పాటు ,కాంగ్రెస్ కీలక నేతలంతా ఆయనను సంప్రదింపులు చేస్తున్నారు. తమవైపు మొగ్గుచూపితే భారీ ఆఫరిస్తామంటే బీజేపీ తమ వైపు మొగ్గుచూపితే కీలక పదవి తోపాటు, మరికొన్ని ఆఫర్లు ఆయన ముందు ఉంచారు. తన అనుచరవర్గానంత ఏకం చేసి, వారి సలహాలు సూచనలతోటే కాలేస్తానంటూ ప్రకటించారు.

### - ఏం చేద్దాం అనుచరులతో మాజీ ఎంపీ

ఇటు కాంగ్రెస్ అటు బిజెపి లు రెండు ఆయన రాక కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి, బీజేపీ పార్టీ నుంచి పెద్దలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చర్చలు జరుపుతుండగా, గురువారం ఏకంగా బీజేపీ చేరికల కమిటీ స్వయంగా పొంగులేటి నివాసానికి వచ్చి బీజేపీలో చేరమని అడిగారు. దీంతో వారితో చర్చల అనంతరం ముఖ్య నాయకులతో సమావేశమైన పొంగులేటి రాజకీయ భవిష్యత్ పై చర్చించారు. ఏం చేద్దాం అంటూ అనుచరులతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చించినట్లు తెలుస్తోంది. అయితే ఎక్కవ మంది కాంగ్రెస్ వైపు వెళ్తే బాగుంటందని కొందరు అంటుంటే, కొంత సమయం తీసుకుని ఖమ్మం ,వరంగల్, నల్గొండ మూడు జిల్లాలకు సంబంధించిన ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి, ఆ తర్వాత నిర్ణయం ప్రకటిద్దామని మరికొంత మంది పొంగులేటి వర్గీయులు చెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు స్వాగతించినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో అధికారం చేపట్టబోయే పార్టీ వైపు మొగ్గు చూపుద్దామని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరికొందరు టిఆర్ఎస్ మినహా ఏ పార్టీకైనా ఓకే అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. రాబోయే 10 ,15 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా కీలక రాజకీయ పరిణామాలు జరగనున్నాయని,వారందరిని ఏకం చేసి నిర్ణయం ప్రకటిద్దాం అన్నట్లు మాజీ ఎంపీ తెలిపినట్లు తెలుస్తుంది.

### ఆశావాహులందరు కాంగ్రెస్ వైపు మొగ్గు

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏదో ఒక జాతీయ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే రెండు పార్టీలతో చర్చలు జరుపుతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన తుది నిర్ణయాన్ని ప్రకటించేందుకు చాలా సమయం తీసుకుంటున్నారు. అయితే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తుండటంతో ఆయన పక్కనే ఉన్న కొందరు ఆశావాహులు తన నిర్ణయాన్ని విభేదించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎక్కువ మంది కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరుతుండగా ఆయన రాజకీయ పరిణామాల కారణంగా బీజేపీ వైపు వెళ్తే కచ్చితంగా ఆశావాహులు కాంగ్రెస్ వైపు వెళ్లే అవకాశం ఉంది. ఎందుకంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్ మాత్రమే. ఈ క్రమంలో బీజేపీ పార్టీలోకి వెళ్తే కచ్చితంగా గెలవలేమని భావిస్తున్న ఆశావాహులు కాంగ్రెస్ వైపు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటికే మట్టా దయానంద్ పొంగులేటికి దూరం కాగా, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య కూడా కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే అశ్వరావుపేట నుంచి ఆదినారాయణ కూడా కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారు.

---

# మోడీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలి

మొదటి పేజీ తరువాయి..

కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని, ఈ ఎర్రజెండా స్ఫూర్తితో రైతు,కార్మిక, శ్రమజీవుల కోసం మరెన్నో పోరాటాలను నిర్మిద్దామని తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా ఆయన గ్రామం సెంటర్ లో ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షుడు గోపే జానికిరాములు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ..ప్రపంచ కార్మికుల ఐక్యత చాటే మేడే రోజును జీళ్ళచెరువు గ్రామంలో అమరవీరులను స్మరించుకుంటూ వారి పోరాటాలను, త్యాగాలను మనం మునుముందు మరెన్నో కార్మికుల సర్కుల కోసం మరెన్నో పోరాటాలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం వ్యవసా య కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతుందని ఇలాంటి ప్రభుత్వాలు ఉంటే కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రమాదం ఉందని, రానున్న రోజుల్లో ప్రజలు మరింత చైతన్యమై మోడీ ప్రభుత్వాన్ని గద్దించే విధంగా పోరాటాలు నిర్మించాలని, మోడీ ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశం అంటుతున్నాయని, వంటనూనె, గ్యాస్, పెట్రోలు తదితర నిత్యవసర ధరలు సామాన్యులకు అందుబాటులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో ఉన్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు చైతన్యమై గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలు చట్టసభల్లో ఉంటే కార్మికుల కోసం, రైతుల కోసం, ఎన్నో చట్టాలు తీసుకువచ్చే ప్రయత్నాలు చేసిందని అందులో భాగంగానే యూపిఏ వన్ ప్రభుత్వం ఉన్నప్పుడు 63 మంది పార్లమెంట్ సభ్యులు ఉండగా ప్రజలందరికీ రైతులకు, కార్మిక కర్షక, రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని ఎర్రజెండాల మద్దతుతో ఉన్న ఆ నాటి ప్రభుత్వం ఆ చట్టను తీసుకొచ్చిందని, కానీ బిజెపి ప్రభుత్వం మాత్రం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని, ప్రస్తుతం బడ్జెట్లో గతం కంటే ఉపాధి హామీ పథకం నికి బడ్జెట్లో 33 శాతం నిధులు తగ్గించిదని, ఉపాధి హామీ పథకాన్ని రైతులకు, కార్మికులకు దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు ఎండగట్టాలని, రానున్న రోజుల్లో ప్రజల కోసం, కార్మికుల కోసం, పనిచేసే ఎర్రజెండా కు ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి జానకి రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వర్రావు,, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, కొండపల్లి మండల కార్యదర్శి కె.వి.రెడ్డి ,సిపిఎం సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి ,మల్లెల సన్మత రావు, తోటకూరి రాజు,గన్య నాయక్, వెంకటేశ్వరరావు, వార్డు సభ్యుడు మడిపల్లి ప్రసాద్, మండల కమిటీ సభ్యులు ,పలు గ్రామాల కార్యదర్శులు, పార్టీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# లే అవుట్లు అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయండి

### అధికారులకు ఆదేశించిన కలెక్టర్

ఖమ్మం, మే 4 (విజయం న్యూస్)

లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మం, నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ, సుడా పరిధిలో లే-అవుట్ ఆమోదం కొరకై అందిన (16) దరఖాస్తులను కమిటీ సమావేశంలో పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, నీటి పారుదల, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్, పీఆర్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను 21 రోజుల లోపు ఆయా శాఖలకు సంబంధించిన అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. అనుమతులు జారీకి సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన పిదపనే అనుమతులు జారీచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అనంతరం లే అవుట్ రెగ్యులేషన్ స్కీం-2020 పై మునిసిపల్, రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాత అనధికార లే అవుట్ల విషయమై లే అవుట్ రెగ్యులేషన్ స్కీం ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాట్ల వారిగా కాకుండా లే అవుట్ ల వారిగా చర్యలు చేపట్టాలన్నారు. లే అవుట్లలో ప్రభుత్వ భూములు, నీటి వనరులు, రహదారులు, అప్రోచ్ రోడ్స్ ఉన్నాయా లేదా చూడాలన్నారు. నీటి



వనరులు ఉన్నచోట నీటి పారుదల శాఖచే ఎన్ఓసి పొందాలన్నారు. దరఖాస్తుల ఆమోద దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఆర్డీవో లు రవీంద్రనాధ్, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఎ.డి. శ్రీనివాసులు, పీఆర్ ఇఇ కె.వి.కె. శ్రీనివాస్, డిసిపి కె. వికాస్, డిటిసిపి ప్రసాద్, మధిర, సత్తుపల్లి, వైరా మునిసిపల్ కమీషనర్లు రమాదేవి, సుజాత, వెంకటేశ్వర్లు, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, రఘునాథపాలెం, కొణిజేర్ల తహశీల్దార్లు శైలజ, సుమ, నరసింహారావు, సైదులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్ స్టాప్ మూన్నాళ్ళ ముచ్చటేనా..?

## ఎక్స్ ప్రెస్ బస్సులు ఆగక భక్తుల ఇక్కట్లు


**ఏన్కూర్, మే 4 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలం గార్లవోడ్డు దగ్గర రిక్వెస్ట్ బస్ స్టాప్ మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఈ దేవాలయానికి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. శని ఆదివారాల్లో భక్తుల రద్దీ మరింతగా ఉంటుంది ఇక్కడ ఎక్స్ ప్రెస్ బస్టాప్ లేదు గత ఏడాది క్రితం ఈ దేవాలయానికి రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వచ్చినప్పుడు గ్రామ పెద్దలు గ్రామస్తులు అర్చకులు అంతా కలిసి గార్లఒడ్డు దగ్గర ఎక్స్ ప్రెస్ బస్ స్టాప్ పెట్టాలని వినతిపత్రం అందజేశారు స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయించారు. అయితే మూడు నెలల పాటు బస్సులన్నీ ఇక్కడ ఆగి వెళుతుండేవి. తర్వాత నుంచి ఎక్స్ప్రెస్ బస్సులు ఆగకుండా పోతుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సౌకర్యం మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోయింది. ఒకటి రెండు ఎక్స్ ప్రెస్ బస్సులు మాత్రమే ఆగుతున్నాయని పూర్తిస్థాయిలో ఇది అమలు కాకపోవడం వల్ల దేవాలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. మంత్రి అజయ్ కుమార్ సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# అక్రమార్కుడిపై పోలీసులకు ఫిర్యాదు..

**ములుగు/నూగురు వెంకటాపురం/మే4( విజయం న్యూస్):**

మండలంలోని దసరాజుపల్లి రెవిన్యూ గ్రామంలో గల చెరువు నుండి అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతూ, నిలువరించేందుకు వెళ్లిన వీఆర్ఏ ల పై దాడికి పాల్పడిన అక్రమార్కుడిపై వెంకటాపురం పోలీస్ స్టేషన్ లో వీఆర్ఏలు గురువారం ఫిర్యాదు చేశారు. పక్కా సమాచారంతో మట్టి తోలకాలు జరుపుతున్న ప్రదేశానికి వెళ్ళగా అక్కడ ఉన్న జెసిబిని, మూడు ట్రాక్టర్లను పట్టుకునేందుకు ప్రయత్నించగా ట్రాక్టర్ తో దాడికి దిగినట్లు గ్రామ రెవెన్యూ సహాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. భారీగా కేకలు వేయడంతో జెసిబి యజమాని, రెండు ట్రాక్టర్లు పరారు కాగా ఒక ట్రాక్టర్ ను పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తహశీల్దార్ అంటి నాగరాజు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక, మట్టి తోలకాలు జరిపిన వారిపై చర్యలు తప్పవన్నారు.





# విద్యుత్ ఘాతంతో పాడి ఆవు మృతి...

**చంద్రుగొండ, మే 4(విజయం న్యూస్):-**

మండల పరిధిలోని తుంగారం పంచాయతీ టేకులబంజర గ్రామానికి చెందిన బర్మావత్ సామా అనే రైతుకు చెందిన పాడి ఆవు విద్యుత్ ఘాతంతో చెందింది. గురువారం ఉదయం మేతకు వెళ్లిన ఆవు గ్రామ శివారులో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండటం వల్ల పాడి ఆవు ప్రమాదవశాత్తు మృతి చెందిందని బాధిత రైతు సామా వాపోయాడు. బాధిత రైతును అధికారులు ఆదుకోవాలని గ్రామస్తులు, తోటి రైతులు కోరుచున్నారు.

# కలెక్టరేట్‌లో పరిశరాలు పరిశుభ్రంగా ఉంచాలి

## - కలెక్టరేట్ అవరణంను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మే 4(విజయం న్యూస్):**

కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఐడిఓసి లో అధికారులు, సిబ్బంది చేపట్టిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఐడిఓసి ఆవరణలో స్వయంగా కలుపు మొక్కలు, పిచ్చి మొక్కల తొలగింపు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గురువారం కార్యాలయ పనివేళలు ప్రారంభానికి ముందు ఐడిఓసి ఆవరణ, కార్యాలయాల లోపల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టాలన్నారు. పని ప్రదేశాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉంచడంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడి, పనిపై ధ్యాస పెరుగుతుందని అన్నారు. ఎవరో వస్తారు, చేస్తారు అని చూడక, మనం పనిచేసే ప్రదేశాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో, మనం ఎక్కువ సమయం వుండే కార్యాలయాన్ని అలాగే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వచ్చే డెంగ్యూ సీజన్ కావున పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవన్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించి సౌకర్యాల కల్పన చేస్తుందని, అట్టి సౌకర్యాలు మనం సద్వినియోగం చేసుకుంటూ, వాటిని కాపాడుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ ఐడిఓసి లోని వివిధ కార్యాలయాలు పరిశీలించి, సూచనలు చేశారు. ప్రతి కార్యాలయం తప్పనిసరిగా ఈ-ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణ చేయాలన్నారు. ఈ-ఆఫీస్ తో ఫైళ్ల నిర్వహణ సులభతరమే కాక, సురక్షితంగా వుంటాయని ఆయన తెలిపారు. పాత





ఫైళ్లను నిబంధనల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను వారం లోగా తొలగించాలని అన్నారు. పాత ఫైళ్ళతో డస్ట్ ఏర్పడి, ఆరోగ్య సమస్యలు వస్తాయని, అనవసరంగా భద్రపర్చడంతో నిల్వ సమస్యలు వస్తాయని అన్నారు. వారంలో తిరిగి తనిఖీకి వచ్చేలోపు రన్నింగ్ ఫైళ్లు, నిబంధనల మేరకు భద్రపర్చాల్సిన ఫైళ్లు మాత్రమే ఉండాలని కలెక్టర్ అన్నారు. కార్యాలయం లోపల మంచి వాతావరణం ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఐడిఓసి లో నాటిన మొక్కల వద్ద నున్న కలుపు, పిచ్చి మొక్కలను అధికారులు, సిబ్బంది తో కలిసి కలెక్టర్ తొలగించారు. పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# జలగం వెంగళరావుకి ఘననివాళులు అర్పించిన కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి

**(కల్లూరు/సత్తుపల్లి-విజయంన్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి జలగం వెంగళరావు 101 జయంతిని పురస్కరించుకొని మాజీమంత్రి, సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు పట్టణంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ వెంగళరావు సామాన్యవ్యక్తిగా రాజకీయ అరంగేట్రం చేసి దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు గారిది. ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్‌గా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా పనిచేశారని తెలుపుతూ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా వారు చేపట్టినటువంటి అనేక సంస్కరణలు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి, దేశాభివృద్ధికి తోడ్పడ్డాయని పేర్కొన్నారు. ఆయన హయాంలోనే ఉమ్మడిరాష్ట్రంతో పాటు మన ఖమ్మంజిల్లాలో విద్య, వైద్యం, విద్యుత్, రహదారి రంగాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయి. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ ప్రాంతాలలో విశ్వవిద్యాలయాలతో పాటు 1975లో హైదరాబాద్ నగరంలో ప్రపంచ తెలుగు మహాసభలను వెంగళరావు ప్రారంభించారని, నాగార్జున సాగర్ ఎడమ కాలువను ఎన్నో వ్యయప్రయాసలతో ఖర్చు చేసి ఖమ్మంజిల్లా మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసర



శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ గుండ్ల పుల్లారావు, మండల సెల్ లింగపోగు కృష్ణ, మండల మైనార్టీ సెల్ చోటు, తోట జనార్ధన్, తేళ్ళూరి కృష్ణ, శీలం శ్రీనివాస రెడ్డి, జినుగు భాస్కరరావు, కల్లేపల్లి రమేష్, మేకల ప్రసాద్,మల్లాది కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, చుక్కా, పోతురాజు నరేంద్ర, రమేష్ తదితులు పాల్గొన్నారు.

# జేపిఎస్, ఓపిఎస్ లను వెంటనే రెగ్యూలర్ చేసి వారిని ఆదుకోవాలి

## పంచాయతీ కార్యదర్శుల నిరసనలో పాల్గొని సంఘీభావం తెలిపిన కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి

**(సత్తుపల్లి/కల్లూరు-విజయంన్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శాంతి యుతంగా జరుగుతున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీల నిరసనకు మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ కమిటి నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దత్తపుత్రికగా చెప్పుకునే పల్లెప్రగతి కార్యక్రమంలో కార్యదర్శులు అహర్నిశలు పనిచేశారని, తెలంగాణకు పారిశుధ్యంలో ఎన్నో అవార్డులు రావడానికి పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరు చేసిన సేవలు అభినందనీయమని తెలుపుతూ ఈ క్రింది డిమాండ్లకు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్, స్టేట్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి,



మండల బీసీ సెల్ నాయకులు గుండ్ల పుల్లారావు, మండల సెల్ నాయకులులో లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, జినుగు భాస్కర్ రావు, తెళ్లూరి కృష్ణ, బొడ్డు కృష్ణ, కల్లేపల్లి రమేష్, పోతురాజు నరేంద్ర, రమేష్ తదతరులు పాల్గొన్నారు.



## వీరయ్యకు నివాళులు అర్పించిన ఎంపీపీ దొడ్డ

**తల్లాడ మే04 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న చుట్టు కోటయ్య తండ్రి చుట్టు వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. గురువారం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో వీరయ్య దశదిన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం

**ఏన్కూరు మే 4 (విజయం న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా గత ఏడు రోజుల నుంచి సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.బి గురువారం ఏన్కూర్ మండలంలో ఏడవ రోజు గ్రామపంచాయతీ కార్యదర్శుల వినూత్న నిరసన సందర్భంగా సమ్మెకు మద్దతు పల్లకి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి. చీఫ్ సెక్రటరీ, వెంటనే స్పందించి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం నేతలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యను ప్రజా సమస్యగా మార్చి పోరాటాలు అన్ని పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయనతోపాటు మద్దతు తెలిపిన వారు సిపిఎం మండల నాయకులు ఏర్పుల రాములు ఇటుకల లెనిన్ , గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు సాయి రాజేష్ జ్యోతి కోటమ్మ రాజేష్ రాణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు వారు చేస్తున్న వివిధ పనులను ముగ్గుల రూపంలో తెలియపరుస్తూ నిరసన తెలియజేశారు.

## గార్ల ఒడ్డు దేవాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

**ఏన్కూరు. మే 4 ( విజయం న్యూస్)**



మండల పరిధిలోని గార్ల ఒడ్డు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు యాగశాల ప్రవేశం, ద్వారా తోరణ పూజ, అగ్ని ప్రతిష్ట, కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎన్ శేషయ్య, దాత, దేవాలయ అభివృద్ధి ప్రదాత దొరబాబు దంపతులు, మద్దికుంట నరసింహారావు, అర్చకులు బీటుకూరి వేణుగోపాలా చార్యులు, నాగరాజాచార్యులు, కిరణ్ కుమార్ చార్యులు, రామకృష్ణ చార్యులు, పవన చార్యులు, నారాయణ చార్యులు, కిషోర్ శర్మ పాల్గొన్నారు.

# రైతులను దగ చేస్తున్న ప్రభుత్వం

### మిల్లర్లు,దళారీ వ్యవస్థలతో రైతులు గోసలు:బీపీ నాయక్

**తల్లాడ మే04 (విజయం న్యూస్)**

అడ్డగోలు విధానంతో రైతులను లూటీ చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుందని వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్ మండిపడ్డారు. వైరా నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, మిల్లర్ల అక్రమాలకు గోసలు పడుతున్న రైతులకు అండగా బీపీ నాయక్ సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో పంట నష్టం జరిగి రైతులు తీవ్ర గోసలు పడుతుంటే, ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా రైతులు అమ్మిన ధాన్యానికి సరైన నగదు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు, మిల్లర్లు, మధ్యవర్తి గుత్తేదారులు, దళారీ వ్యవస్థతో రైతులు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ పండిన పంట లో భారీగా కోతలు విధిస్తూ, రైతు కష్టాన్ని దొడ్డిదారిలో సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. గుగులోత్ నాగరాజు, భానోత్ బద్రు అనే రైతులు సొసైటీ ద్వారా 880 బస్తాలలో 352 క్వింటాలు వరి ధాన్యం అమ్మగా, 35 బస్తాలు, 14 క్వింటాల ధాన్యాన్ని కోతల రూపంలో మాయం చేస్తూ 28560 రూపాయలు లూటీ చేశారని, ఇదేం లెక్క అని రైతులు ప్రశ్నించగా వారికి సరైన సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి సిద్ధమయ్యారని, ఇదే విధానంతో రాష్ట్రంలో అనేకమంది రైతులు తీవ్ర ఇబ్బందులు గోసలు పడుతున్నారని ఎక్కువగా నష్టపడుతున్నారని వెల్లడించారు.దొడ్డిదారిలో అక్రమంగా సంపాదిస్తున్న ధనాన్ని మంత్రులు, శాసనసభ సభ్యులు కిందిస్థాయి నాయకులు, అధికారులు పందికొక్కుల వలె తింటున్నారని, రైతుల రక్త మాంసాలను పిలుస్తున్నారని బీపీ నాయక్ మండపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యల పైన భారతీయ జనతా



పార్టీ న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తుందని, అవినీతి సొమ్మును కక్కిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ప్రధాన కార్యదర్శులు పాపగంటి నరేష్, మనుగోలు వెంకటకృష్ణ, గుత్తా నాగేంద్రబాబు,ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొమ్ము విజయ్, యువ మోర్చా ఉపాధ్యక్షులు కూరగాయల దిలీప్, గిరిజన మోర్చా నాయకులు సునీల్ నాయక్ , రైతులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభను బహిష్కరించిన ప్రజా ప్రతినిధులు..




**సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులు**

**అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం**

**ములుగు/నూగూరు వెంకటాపురం/ మే4 (విజయం న్యూస్):**

వెంకటాపురం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు చెరుకూరి సతీష్ కుమార్ అధ్యక్షతన గురువారం జరగ వలసిన సర్వసభ్య సమావేశాన్ని ప్రజాప్రతినిధులందరూ బహిష్కరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి మండలంలోని 26 శాఖలు హాజరు కావాల్సి ఉండగా కేవలం ఎనిమిది శాఖలకు సంబంధించిన అధికారులు హాజరవడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై చర్చించే సమావేశానికి అధికారులు డుమ్మా కొట్టడాన్ని వ్యతిరేకిస్తూ సభ నుండి వెనుతిరిగారు. గతంలో జరిగిన సమావేశాలన్నింటిలోనూ అధికారులు ఇదే తీరును కనబరిచారంటూ ఆగ్రహం చెందారు. ముఖ్యంగా అబ్కారి, రహదారులు భవనాల శాఖల అధికారులను తప్పు పడుతున్నారు. ఎంతో కాలంగా ప్రయాణ సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ఆర్ బి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జోరుగా సాగుతున్న మద్యం విక్రయాలను నిషేధించడంలో ఎక్సైజ్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యేలా చూడాలని డిమాండ్ చేస్తూ సభ ను బహిష్కరించారు. హాజరైన వారిలో తహసిల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీవో అడ్డూరి బాబు, అటవీ అధికారి దేవరాజ్, జడ్పిటిసి సభ్యురాలు పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

# మొలకెత్తిన ధాన్యాన్ని రోడ్డుపై తగలబెట్టిన రైతన్నలు

**తల్లాడ (విజయం న్యూస్)**

తల్లాడ మండలం రంగం బంజర్ లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో తడిచి మొలకెత్తిన వరి ధాన్యాన్ని మద్దతు ధర ఇచ్చి తక్షణమే కొనుగోలు చేయాలని గురువారం ఉదయం రంగం బంజర హైవే రహదారి పై రైతులకు మద్దతుగా బైఠాయించి రాస్తారోకో చేసిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ రంగం బంజర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి నెలరోజులవుతున్న ఒక క్వింటా ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటం మూలంగా ఇటీవల వచ్చిన అకాల వర్షాల కారణంగా ధాన్యం మొత్తం తడిచి మొలకెత్తడం జరిగింది. ఆవేదనలో ఉన్న రైతులు తమ గోడు మానవతారాయ్ తో వెళ్ళబోసుకోగా మానవతారాయ్ హుటాహుటిన రంగం బంజర కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి తక్షణమే తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. తేమ తాలు తరుగు పేరుతో క్వింటాకి ఐదు నుంచి పది కిలోల వరకు తీసివేసి రైతులను మోసం చేస్తున్న అధికారులు మిల్లర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని మానవతారాయ్ డిమాండ్ చేశారు. మిల్లర్లు



బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై రైతుల్ని మోసం చేస్తున్నారని తెలిపారు.

# పేదల భూములు గుంజుకుంటే ఖబర్దార్

**- తెలంగాణలో బిజెపి రాదు.. బిఆర్ఎస్ ఉండదు**
**- ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కు విఆర్ఎస్ తప్పదు**
**- ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్ర భవితవ్యం**
**- పాదయాత్ర సందర్భంగా కార్నర్ మీటింగ్‌లో కేంద్రంపై మండిపడిన సీఎల్పీ నేత భట్టి**



**(భువనగిరి/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**
గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటే ఖబర్దార్ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం రాత్రి పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా భువనగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడారు. అధికారంలోకి రావడానికి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇచ్చిన హామీని విస్మరించి గత ప్రభుత్వాలు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వానికి పేదల ఉసురు తప్పనిసరిగా తగులుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నింటిని పేదలకు పంచుతామని, అసైన్డ్ కమిటీలను తిరిగి పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు. ఎన్ని కుట్రలు చేసిన బిజెపి తెలంగాణలో అధికారంలోకి రాదని అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ అధికారంలో ఉండేదే లేదని, ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కి వీఆర్ఎస్ తప్పదని ఎద్దేవా చేశారు. కొలువుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రానప్పటికీ కేసీఆర్ కుటుంబంలో మాత్రం నలుగురికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. కొలువులు రాకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నదని నిప్పులు చెరిగారు. 2023 -24 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి విద్యార్థిలోక నడుం బిగించిందని వివరించారు. తెలంగాణ ప్రజల సంపద నాలుగు కోట్ల మందికి చెందకుండా దోపిడీ చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం త్వరలోనే ఉందని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్ర భవితవ్యం ఉంటుందని అన్నారు. భువనగిరి బైపాస్ రోడ్డులో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను గుంజుకొని ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించడం దుర్మార్గమని అన్నారు. బోనగిరి అర్బన్ కాలనీలోని రైల్వే గేట్ సమస్యను పరిష్కరించేందుకు ఉత్తంకుమార్ రెడ్డి గారు పార్లమెంట్లో ప్రభుత్వాన్ని నిలదీసి రైల్వే మంత్రి ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రశ్న పత్రాలు లీవ్ కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని వెల్లడించారు. కేజీ నుంచి పీజీ వరకు ఇంగ్లీష్ మీడియం లో ఉచితంగా నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ ద్వారా 5 లక్షల వరకు మెరుగైన వైద్యం అందించేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు.



## ఇల్లందు ఏరియాలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

**(ఇల్లందు-విజయంన్యూస్)**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఉద్యోగులకు తెలియజేయునది ఏమనగా, ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ క్రీడలకు సంబంధి0చి 18 సంవత్సరాల లోపు గల ఇల్లందు ఏరియా లో పని చేస్తున్నసింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం వేసవికాల క్రీడా శిక్షణా శిబిరం ఇల్లందు లోని 24 ఏరియాలో గల రన్స్ గోల్స్ స్టేడియం నందు తేది: 07.05.2023 నుండి 25 రోజుల వరకు ఉదయం 6 గంటలనుండి 8 గంటల వరకు మరియు సాయంత్రం 5.30 గంటలనుండి 7 గంటల వరకు నిర్వహించబడునని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు తెలియజేశారు. కావున ఆసక్తి గల (18 సంవత్సరాల లోపు గల) ఉద్యోగుల పిల్లలు ఇల్లందు ఏరియా జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం-కమ్యూనికేషన్ సెల్ నందు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోనగలరు.



## మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం

**న్యూఢిల్లీ/ఖమ్మం, మే 04(విజయం న్యూస్) :**
న్యూఢిల్లీలో బీఆర్ఎస్ భవన రూపంలో మహాద్భుత ఘట్టం ఆవిష్కృతమైందని పార్టీ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.పండుగ వాతావరణం లో పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభమైందని అన్నారు. తెలంగాణా భవన్ ప్రారంభోత్సవంలో కేశవరావు తో కలసి పాల్గొన్న నామ నాగేశ్వరరావు కార్యక్రమానికి విచ్చేసిన సీఎం కేసీఆర్ కు అపూర్వ స్వాగతం పలికారు. బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం దేశ రాజకీయాలకు కీలకం కానున్నదని చెప్పారు.అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి తో రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసిన కేసీఆర్ రానున్న కాలంలో భారత దేశంలో గుణాత్మక మార్పు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని అన్నారు.అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ అని, అందుకే కేసీఆర్ ను యావత్ దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.భావి నవ భారత ప్రధాని కేసీఆర్ అని, ఆయనతోనే దేశంలో అభివృద్ధి పరిఢవిల్లుతుందని నామ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సుదర్శన పూజ, హోమం, వాస్తు పూజల్లో కేసీఆర్ తో కలసి నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్‌కు అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని వసంత్ విహర్ లో బి ఆర్ ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ "యావత్ దేశ ప్రజలు కెసిఆర్ నాయకత్వం కావాలని కోరుతున్నారని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను మన తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి దేశానికి ఆదర్శం నిలిచిందని అన్నారు. కేసీఆర్ ఏ పని మొదలు పెట్టిన పక్క ప్రణాళికతో మొదలు పెట్టి ముగిసే వరకు విశ్రాంతి తీసుకోరని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాలలో ప్రథమ స్థానంలో నిలిచి, దేశాభివృద్ధికి కృషి చేస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## శ్రమశక్తి పురస్కారం అందుకున్న రంగనాథ్‌కు సన్మానం

**(ఇల్లెందు-విజయంన్యూస్)**



ఇల్లందు ఏరియాలోని పర్సనల్ విభాగం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని రవీంద్ర భారతి నందు నిర్వహించిన మేడే వేడుకలలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారం అందుకున్న ఇల్లందు ఏరియా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు ఎస్. రంగనాథంను ఏరియా డీజీఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేశారని,వారికి సౌకర్యాలు కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించారనిమరియు అయన చేసిన విశిష్ట సేవలకు ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి చాలా వార్డులు రావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్లు అనిల్, లక్ష్మీనారాయణ,ఉద్యోగులు సాంబయ్య, రాకేష్, కిషోర్ ఇతర మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోడోన్‌ను తరలించాలి

**- తహసీల్దార్‌కు వినతి చేసిన బీఎస్పీ**

**(కూసుమంచి-విజయం న్యూస్)**
మండలంలోని గట్టుసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్యాస్ గోడౌన్ ను అక్కడి నుండి జనావాసాలకు దూరంగా తరలించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి బి.ఉపేందర్ డిమాండ్ చేశారు.కూసుమంచి తహశీల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు. ప్రక్కనే ఉన్న కస్తూరిబాయి స్కూల్‌లో పిల్లలకు ప్రమాదం పొంచి ఉన్నదని తెలిపారు. సుమారుగా 360 మంది విద్యార్థులు,టీచర్లు,స్టాఫ్ ఉన్నారని గ్యాస్ లీక్ అయ్యి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. చీమలపాడులో గ్యాస్ లీక్ కావడం వలన నలుగురు మరణించారని, 6 గురికి తీవ్ర గాయాలై అవయవాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. లోక్యతండ, నాయకన్ గుడెంలో గ్యాస్ గ్యాస్ ప్రమాదాల వలన ఆస్తి నష్టం జరిగి సర్వం కోల్పోయారన్నారు. ఈ వేసవి సెలవుల్లో గ్యాస్ గోడౌన్ ఖాళీ చేయించాలని పేర్కొన్నారు. స్కూల్స్ పునః ప్రారంభం లోపు గ్యాస్ గోడౌన్ ఖాళీ చేయించి విద్యార్థినుల ప్రాణాలు కాపాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చలకూరి, కూసుమంచి మండల అధ్యక్షుడు దుంపల సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లక్ష్య సాధకుడు విక్రమార్కుడు: జావిద్

- రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించే నాయకుడు
- ప్రజలను ఓదారుస్తూ విజయవంతంగా 600 కిలోమీటర్ల పాదయాత్ర
- అభినందలను తెలిపిన నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- ఖమ్మం అంబేద్కర్ సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ నేతలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ లక్ష్యసాధకుడు రాష్ట్రాన్నే ప్రగతి పదం వైపు నడిపించే సత్తా ఉన్నదీరుడు బట్టి విక్రమార్క కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ కొనియాడారు. భట్టి విక్రమార్క మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 49రోజుల్లో 600 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా ఆయనకు అభినందనలు తెలుపుతూ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీసెంటర్ వద్ద గురువారం కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు జావేద్ మాట్లాడుతూ... కన్నీటి గాథలతో నిండిపోయిన జీవితాల్లో వెలుగులు నింపడమే తన లక్ష్యంగా అట్టడుగున నలిగే వారికి వెలుగై ఒక సైనికునిల కదులుతున్న నాయకుడు భట్టి విక్రమార్క అని అన్నారు. అగ్గికి ఆహుతై, బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో బడుగు, బలహీన, అణగారిన, అట్టడుగు వర్గాలు, మైనారిటీ ప్రజలను తిరిగి బలవంతంగా నిజాం కాలం నాటి బానిసత్వపు, వెట్టి చాకిరీలోకి బలవంతంగా నెట్టివేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని అన్నారు. ఈ కుట్రలను పకడ్బందీగా అమలు చేసేందుకు ధరణి అనే చట్టంతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు, ఇందిరమ్మ సంక్షేమ పాలనతో అందించిన భూములను తిరిగి బలవంతంగా ప్రభుత్వం గుంజుకొంటోంది. ఈ దుర్మార్గ పాలనను ప్రజలకు వివరించేందుకు, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకూ 1500కు పైగా కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తూ ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారని అన్నారు. నాటి నిజాం కాలపు రజాకర్లమీద జరిగిన సాయుధ తెలంగాణ పోరాటం, తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాలు వచ్చింది.. భూమి కోసం,. భుక్తి కోసం.. విముక్తి కోసమే. దున్నేవాడిదే భూమి అంటూ జెండా ఎత్తి ఆత్మగౌరవంతో జీవించే అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ నేడు కుట్రపూరింతగా మళ్లీ నాటి ఫ్యూడల్ బానిసత్వపు, వెట్టి చాకిరలోకి తోసేస్తున్నాడు.. దీనిపై భట్టి విక్రమార్క అటు శాసనసభలోనూ, బయటా ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇప్పుడు పాదయాత్రతో ప్రజల మధ్య తిరుగుతూ.. ప్రజల్ని ఉత్తేజితుల్ని... చేస్తూ కార్యోన్ముఖుల్ని చేస్తున్నారని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, సింగరేణి కార్మికులు, కుల వృత్తులు చేసే వారు అన్ని రంగాల వారిని కలుస్తూ వారి సమస్యలను వింటూ వాటిపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్నారు భట్టి విక్రమార్క అని అన్నారు. అంతే కాకుండా ఈ నెల 8 న నిరుద్యోగ నిరసన సభకు ప్రియాంక గాంధీ పాల్గొనున్నారని అదే రోజు భట్టి విక్రమార్క యాత్ర సరూర్ నగర్ చేరుకుంటుందని అక్కడ జరిగే బహిరంగ సభలో నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, మానవతావాదులు, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

**- అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి**

ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండి పడ్డారు. ఆరు నెలలుగా అకాల వర్షాలు కురుస్తుంటే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలం అయిందని అన్నారు. వెంటనే మార్క్ ఫెడ్ లు ప్రారంభించి రైతుల దగ్గర ధ్యానం కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తేమ తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టకుండా బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ఆధ్యర్యంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, లకవాత్ సైదులు పల్లెబోయిన చంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ముజహిద్ హుస్సేన్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్, సేవా దల్ నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్,బీసీ సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షులు ఏసబోయిన శ్రీశైలం, మహమూద్, షేక్ వసీం,పర్వత శ్రీను, భీమ రెడ్డి రమేష్, దాసరి పూర్ణ చంద్,బోబుర్



నరేంద్ర,రిచింతల ఉపేందర్, షేక్ జాహిర్, పాష, గడ్డం వెంకటయ్య, చలపతి,కళంగి కనకరాజు, గాదరి బాబు, రంజాన్, అబ్దుల్ అహద్,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, కొంటెముక్కుల నాగేశ్వరరావు, మారం కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, బొడ తావుర్య నాయక్,మాజీ సర్పంచ్ రేమల్లే రమేష్, ఆలస్యం సూరయ్య, ఇర్జల కృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

---

# నా పుట్టినరోజు వేడుకలు ఎవ్వరూ చేయవద్దు

- కష్ట కాలంలో ఉన్న రైతుల కోసం పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న రాయల
- రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు
- వారి కోసమే మనం పోరాటం చేద్దాం:రాయల నాగేశ్వరరావు

(కూసుమంచి-విజయం న్యూస్)

ఈనెల 5న తన జన్మదినం సందర్భంగా ఎవరూ ఎలాంటి వేడుకలు చేయవద్దని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు సూచించారు. తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు అకాల వర్షాలతో ధాన్యం తడిచి రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో తన పుట్టినరోజు వేడుకలు ఎవ్వరూ చేయవద్దన్నరు.ఏదైనా చేయాలనుకుంటే రైతుల పక్షాన నిలబడి పోరాటం చేద్దామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.రైతులు తీరని కష్టాల్లో ఉన్నారని వారికి అండగా తాను ఉంటానన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయల

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ధర్మాతండా గ్రామంలో జర్పుల వస్త్రం-కౌసల్య ల కుమారుని వివాహానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు, గుగులోతు మోహన్ హాజరై నూతన వధూవరులు లచ్చు-గాయత్రి ని ఆశీర్వదించారు..

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం గ్రామంలో ఇటీవల మరణించిన కర్లపూడి నాగరాజు, యంద్రాతి జోజి చిత్ర పటాలకు టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. నేలకొండపల్లి మండలం మంద్రాజుపల్లి గ్రామం లో ఇటీవల కాలుకి ఫ్రాక్చర్ అయి చికిత్స పొందుతూన్న నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభంజన పథం విలేకరి తోళ్ళ బుచ్చాలు ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు..

